అక్రమ నిర్మాణాలు తొలగించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోటగిరి, జనవరి 19 : మండలకేంద్రంలో అక్రమ నిర్మాణాలను తొలగించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ హెచ్చరించారు. కోటగిరిలోని ఫంక్షన్‌హాల్‌లో అన్ని రాజకీయ పార్టీలు, దళిత ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిజాంసాగర్ కాలువ సరిహద్దులో ప్రభుత్వ స్థలాలు అక్రమణకు గురవుతున్నాయని, దీనిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని అన్నారు. కాలువ సరిహద్దులో చేపడుతున్న పనులకు అధికారులు నోటీసులు ఇచ్చి తొలగించాలన్నారు. ప్రభుత్వ భూములు, స్థలాలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదానం చేస్తున్న యువకులు

డిచ్‌పల్లి, జనవరి 19 : మండలంలోని నడ్పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జియో లైఫ్ ఫౌండేషన్, రాజరాజేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 60 మంది యువకులు పాల్గొని, రక్తదానం చేశారు. రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి అందజేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో జియో లైఫ్ ఫౌండేషన్, రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధులు ఈరవత్రి రాజేందర్, రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

తెడ్డు రవళి

సిరికొండ, జనవరి 19 : సిరికొండకు చెందిన తెడ్డు రవళి అదృశ్యమైనట్లు ఎస్సై రామ్ తెలిపారు. రవళి అమ్మమ్మ తూంపల్లిలో 15 రోజుల క్రితం మృతిచెందగా అంత్యక్రియలకు తల్లి తెడ్డు లక్ష్మితో కలిసి వెళ్లింది. ఇంటి వద్ద పని ఉన్నదని చెప్పి శుక్రవారం రవళి సిరికొండకు వెళ్లింది. ఇంట్లో లేదని శనివారం స్థానికుల ద్వారా తెలుసుకున్న యువతి తల్లి లక్ష్మి ఇంటికి వెళ్లి చూడగా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీ అందజేస్తున్న మాజీ మంత్రి వేముల

బాల్కొండ, జనవరి 19: రోడ్డు ప్రమాదంలో గాయపడి వెంటిలేటర్‌పై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కిసాన్‌నగర్‌కు చెందిన నిజాముద్దీన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.రెండు లక్షల ఎల్‌వోసీని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఎల్‌వోసీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన చికిత్స అందజేయాలని, శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీ ద్వారా చేయాలని నిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

నేడు దుకాణాల సముదాయాలకు వేలం

ఎడపల్లి, జనవరి 19: మండలంలోని జాన్కంపేట్‌లో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే జాతరలో దుకాణాల నిర్వహణకు సోమవారం వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గింజుపల్లి వేణు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపాలు ఉదయం 10గంటలకు హాజరు కావాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక

ఎడపల్లి, జనవరి 19: మండల కేంద్రంలోని నయాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీని ఎడపల్లి గౌడ కులస్తులు ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆర్.ఎల్లాగౌడ్, ఉపాధ్యక్షులుగా కె.ప్రభాకర్ గౌడ్, ప్రహ్లాద్ గౌడ్, సెక్రటరీగా అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల నర్సాగౌడ్, సలహాదారులుగా నటరాజ్ గౌడ్, కల్యాణ్ గౌడ్, శంకర్‌గౌడ్, నాగ గౌడ్ తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కమిటీ రెండేండ్ల వరకు కొనసాగుతుందని వారు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి..

చందూర్, జనవరి 19 : మండలకేంద్రంలో బోధన్ డివిజన్ కార్యదర్శి తుకారాం, జిల్లా సభ్యుడు నీరడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేగరి సాయిలు, ఉపాధ్యక్షుడిగా నీరడి చరణ్, కార్యదర్శిగా బేగరి సాయిలు, కోశాధికారిగా మేడ్‌పల్లి సాయిలు, ఆర్గనైజర్ కార్యదర్శిగా నీరడి సాయిలు, ప్రచారకార్యదర్శిగా ఇందూర్ సాయిలు, సభ్యులుగా నరేశ్, నీరడి బాలయ్య, తోలుదొడ్డు గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

సాగుకు యోగ్యం కాని భూముల వివరాల సేకరణ

- నిర్మాణాలు ఉన్న, లీజుకు ఇచ్చిన పంట భూములను పట్టా నుంచి తొలగిస్తారా?
- పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న రైతులు

పోతంగల్, జనవరి 19 : మండలంలో సాగుకు యోగ్యం కాని భూములకు అధికారులు సర్వే చేపట్టి, వివరాలు నమోదు చేసుకుంటున్నారు. పంట పొలాల వద్ద పంటకు సంబంధించిన సామగ్రి, మందుల నిల్వ కోసం నిర్మించుకున్న షెడ్లను సైతం యోగ్యత లేని భూములుగా అధికారులు లెక్క కడుతున్నారని, లెక్క కట్టిన ఆ భూములు పట్టాదారు పాస్‌బుక్కులో నుంచి తొలగిస్తారా, తొలగిస్తే ఆ భూమి ఏవిధంగా లెక్కకడతారని రైతులు సందిగ్ధంలో పడ్డారు. అదేవిధంగా లీజు (కోళ్ల ఫారాలు, దాబా హోటళ్ల నిర్వహణ)కు ఇచ్చిన భూముల పరిస్థితి ఏమిటోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పోతంగల్ మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు ఇప్పటివరకూ సర్వే చేపట్టి, 22 ఎకరాలు సాగుకు యోగ్యత లేని భూమిగా గుర్తించారు. సోమవారం నిర్వహించే సర్వేతో మరిన్ని ఎకరాలు పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుబంధును సకాలంలో అందజేశారని పలువురు రైతులు గుర్తుచేసుకున్నారు.

వ్యవసాయ భూమిలో మందులు, సామగ్రి ఉంచడం కోసం నిర్మించుకున్న షెడ్డు వివరాలను నమోదు చేసుకుంటున్న అధికారులు

మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు

సిరికొండ, జనవరి 19 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెవ్వ, డివిజన్ ఉపాధ్యక్షురాలు పిట్ల రమ డిమాండ్ చేశారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఇస్తామన్న రూ.2500 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముగ్గులు, కుర్చీ పోటీలు, బీడీలు చుట్టే పోటీలు నిర్వహించారు. డివిజన్, మండల నాయకులు పుష్పలత, పద్మ, మానస, జమున, గంగామణి, లత, లావణ్య, రామగంగు, గంగామణి, రాజమణి, మణెమ్మ, అరుణ, లలిత, సావిత్రి, విజయ పాల్గొన్నారు.

ఆదిభట్ల నారాయణదాసు వర్ధంతి

సుభాష్‌నగర్, జనవరి 19 : హరికథ పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు వర్ధంతిని నగరంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో ఉన్న గీతాభవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ విశాల్ హాజరై మాట్లాడారు. హరికథలో ఆయన సేవలు అనితరసాధ్యమని, భావితరాలకు చిరస్మరణీయులని అన్నారు. శ్రీపాద కుమారశర్మ, వీపీ చందన్‌రావు, స్వప్నారాణి, ఎంఎస్ నర్సింహాచార్యులు, సీహెచ్. మోహన్‌దాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇందూరు యజ్ఞ సమితి ఆధ్వర్యంలో 488వ గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. కర్ణాటక గాత్ర గాయకురాలు స్వప్నారాణి త్యాగరాజ పంచరత్నాలను ఆలపించారు. ప్రముఖ హరికథకుడు చిరంజీవాచార్యులు శ్రీరామ దర్శన వైభవం హరికథా గానం చేశారు.

'మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఇందల్వాయి, జనవరి 19 : మందకృష్ణ మాదిగ, ఎస్సీ వర్గీకరణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పసుల రామ్మూర్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు కిష్టయ్య, అంజయ్య, నర్సయ్య, నామాల గంగాధర్, సాయిలు, భూమయ్య, మహేందర్, మోహన్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఇన్‌చార్జి మంత్రి జూపల్లి, ప్రజాప్రతినిధులు, అధికారులు

కంఠేశ్వర్/ వినాయక్‌నగర్, జనవరి 19 : జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.. ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. తాగునీటి సమస్య తీర్చేందుకు అమృత పథకం కింద రూ.217 కోట్లతో, భూగర్భ మురుగునీటి నిర్వహణ కోసం రూ. 162.81 కోట్లతో, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణం కోసం రూ. 2.47 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ పాల్గొన్నారు.

నగరంలోని పోలీస్‌లైన్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన భరోసా సెంటర్‌ను ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.. మహ్మద్ షబ్బీర్ అలీ, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్‌తో కలిసి ప్రారంభించారు. భరోసా కేంద్రంలో 216 మంది ప్రొఫెషనల్ స్టాఫ్, 29 మంది స్టాఫ్, ఇద్దరు భరోసా పీఎంయూ స్టాఫ్, ఏడుగురు ఎల్లవేళలా సేవలందించేందుకు అందుబాటులో ఉంటారని డీజీపీ జితేందర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ అశోక్ కుమార్, అర్బన్, రూరల్, బోధన్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రొబేషనరీ ఐపీఎస్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో 2005-06 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఉదయం నుంచి సాయంత్రం ఆనందంగా గడిపారు. పూర్వ గురువులను సన్మానించారు.

– మోర్తాడ్, జనవరి 19

నిఘా నేత్రం.. నిరుపయోగం

నిర్వహణ లేక పనిచేయని సీసీ కెమెరాలు

కమ్మర్‌పల్లిలో స్తంభానికి ఉన్న సీసీ కెమెరా స్టాండ్

మోర్తాడ్, జనవరి 19: ఈరోజుల్లో సీసీ కెమెరాలు ఎంత అవసరమో అందరికీ తెలిసిందే. ముఖ్యంగా గ్రామాల్లో దొంగతనాలు , ఇతర ఏ సంఘటనలు జరిగినా కేసులను చేధించేందుకు పోలీసులకు ఇవి ఎంతగానో తోడ్పడుతాయి. పోలీసులు గ్రామాల్లో గతంలో ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించి, రూ.లక్షల్లో డబ్బులు జమ చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. కాని వాటి నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం కారణంగా గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కనిపించడం లేదు. ఉన్నచోట పనిచేయడం లేని పరిస్థితి నెలకొంది. రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం గ్రామాల్లో కనిపించడం లేదు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు ఎంతగానో కృషి చేసిన పోలీసులు వాటి నిర్వహణ విషయంలోనూ ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎస్సారెస్పీలో తగ్గుతున్న నీటిమట్టం

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్

- యాసంగి పంటలకు కొనసాగుతున్న నీటివిడుదల

మోర్తాడ్, జనవరి 19: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి 105 రోజుల పాటు యాసంగి పంటల కోసం నీటి విడుదలకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రాజెక్ట్ పరిధిలోని 7.60లక్షల ఎకరాలకు వివిధ కాలువల ద్వారా సాగునీటిని అందిస్తున్నారు. యాసంగి పంటలకు నీటివిడుదల కొనసాతుండడంతో క్రమంగా ప్రాజెక్ట్‌లో నీటి మట్టం తగ్గుతున్నది. డిసెంబర్ 25న యాసంగి పంటలకు నీటివిడుదలను ప్రారంభించగా ఏప్రిల్ 9వరకు కొనసాగనుంది. ఈకాలంలో ప్రాజెక్ట్ నుంచి 63.85టీఎంసీల నీటిని విడుదల చేయనున్నారు. కాకతీయకాలువ ద్వారా ఎగువ మానేరు వరకు నీటిని అందిస్తున్నారు. మానేరు వరకు రెండుజోన్లుగా విభజించి జోన్ 1 కింద డి-5 నుంచి డి-53 వరకు, జోన్ 2 కింద డి-54 నుంచి 94 వరకు వేర్వేరుగా ఎనిమిది రోజుల పాటు నీటిని అందిస్తున్నారు. సరస్వతీ కాలువ ద్వారా నిర్మల్ జిల్లాకు, లక్ష్మీకాలువ ద్వారా బాల్కొండ నియోజకవర్గానికి నీటిని అందిస్తున్నారు. లక్ష్మీకాలువకు 250 క్యూసెక్కుల నీటివిడుదల కొనసాగుతుండగా డీ-1 కాలువకు 4క్యూసెక్కులు, డీ-2కాలువకు 25 క్యూసెక్కులు, డీ-3 కాలువకు 140 క్యూసెక్కులు, డీ-4 కాలువకు 81 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. డీ-3 కాలువ కింద వేంపల్లి ఎత్తిపోతల యూనిట్-1కు 35 క్యూసెక్కులు, యూనిట్-2కు 105 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. బోదెపల్లి ఎత్తిపోతలకు 8క్యూసెక్కులు, నవాబ్ ఎత్తిపోతలకు 39 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్ట్‌లో ప్రస్తుత నీరు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు (80.5టీఎంసీలు) కాగా ఆదివారం నాటికి 1084.50 అడుగులు(58.356టీఎంసీలు) నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువకు 4వేల క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 250, అలీసాగర్ ఎత్తిపోతలకు 450, గుత్ప ఎత్తిపోతలకకు 135 క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 700 క్యూసెక్కులు, వదర కాలువకు 5వేల క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి కృష్ణ ఇంట్లో ఆదివారం శుభకార్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత.. మేయర్ దండు నీతూకిరణ్, జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావుతో కలిసి హాజరయ్యారు.

– ఖలీల్‌వాడి, జనవరి 19

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎడపల్లి మండల నాయకులు

ఎడపల్లి, జనవరి 19: బీఆర్ఎస్ మండల నాయకులు ఎమ్మెల్సీ కవితను జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం, తదితర అంశాలపై చర్చించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పని చేసి విజయం సాధించడానికి కృషి చేస్తామని మండల నాయకులు తెలిపారు. పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు శ్రీరామ్, నాయకులు రవిందర్ గౌడ్, ఉండి నాగేందర్‌రెడ్డి, పరిగి సుమన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు

అవగాహన కల్పిస్తున్న నర్రా రామారావు

ఖలీల్‌వాడి, జనవరి 19 : సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని కోటగల్లీలో ఆదివారం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్యదర్శి వెంకన్న అధ్యక్షత వహించారు. జీవ పరిణామం అంశంపై జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు తరగతులు బోధించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సాయన్న, మురళి, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, సీఎల్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, గణేశ్, సాయిబాబా, మహేశ్, నాయకులు రాందాస్, లింగం, గంగాధర్, శకుంతల, మోహన్, లలిత, నసీర్, సృజన్, మంజుల, శారద తదితరులు పాల్గొన్నారు.

ఠానాకలాన్ శివారులో చిరుత పిల్ల సంచారం

ఎడపల్లి, జనవరి 19: మండలంలోని ఠానాకలాన్ శివారులో నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారి పక్కన చిరుతపులి పిల్ల సంచరిస్తున్నట్లు బాపూనగర్‌కు చెందిన యువకులు ఆదివారం తెలిపారు. వారు పొలం పనులకు వెళ్లగా చిరుతపులి పిల్ల కనిపించినట్లు తెలిపారు. దానిని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. సంచారవిషయంపై అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పులి బోను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

కారు ఢీకొని మహిళ మృతి

ఎడపల్లి, జనవరి 19: మండల కేంద్రంలో కారు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన మచ్చర్ల రజిని (48) ఎడపల్లి గ్రామానికి తన బంధువైన అక్క సిరిసెట్టి లక్ష్మి మనవడి పుట్టిన రోజు వేడుకకు శనివారం హాజరైంది. ఆదివారం జిల్లా కేంద్రానికి బయల్దేరేందుకు ఎడపల్లి రెక్వెస్ట్ బస్టాప్ వద్ద బస్సు కోసం ఎదురు చూస్తున్నది. బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి అక్క సిరిసెట్టి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు..

తేజ (ఫైల్)

ముప్కాల్, జనవరి 19: మండల కేంద్రానికి చెందిన అనికేషి తేజ(19) శ్రీరాంసాగర్ లక్ష్మి కాలువలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందినట్లు ఎస్సై రజనీకాంత్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అనికేషి తేజ తన మిత్రులు అభినవ్, రిషితో కలిసి శ్రీరాంసాగర్ లక్ష్మి కాలువలో చేపలు పట్టేందుకు వెళ్లి నీటిలో దిగాడు. కాలువలో నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో అభినవ్, రిషి బయటికి వచ్చారు. అనికేషి తేజ నీటి వేగానికి కొట్టుకుపోయాడు. గజ ఈతగాళ్ల సాయంతో వెతకగా ఘటనా స్థలానికి సుమారు వంద మీటర్ల దూరంలో తేజ మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బైక్ ఢీకొని ఒకరు..

నందిపేట్, జనవరి 18: స్థానిక వివేకానంద చౌరస్తాలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కౌల్‌పూర్ ఎన్టీఆర్ కాలనీకి చెందిన తమ్మిశెట్టి ఆరోగ్యం (62) అనే వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై చిరంజీవి కథనం ప్రకారం.. మృతుడు ఆరోగ్యం శనివారం సాయంత్రం తన బైక్‌ను రిపేర్ చేయించుకునేందుకు నందిపేట్‌కు వచ్చాడు. వివేకానంద చౌరస్తా వద్దకు రాగానే ఎదురుగా అతివేగంగా అజాగ్రత్తగా బైక్ నడుపుతూ వస్తున్న కందకుర్తి రవికుమార్ అనే వ్యక్తి బలంగా బైక్‌తో ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆరోగ్యం అనే వ్యక్తికి జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు తమ్మిశెట్టి సాయికిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీసీలకు రాజ్యాధికారం రావాలి

మాట్లాడుతున్న బీసీ రాజ్యాధికార సమితి నేతలు

మాక్లూర్, జనవరి19: బీసీలకు రాజ్యాధికారం కోసం ఉద్యమాలు తప్పవని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు నాగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీసీ నాయకులతో విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నా బీసీలకు రాజ్యాధికారం రాలేదన్నారు. అగ్రకులాలే రాజ్యం ఏలుతున్నాయని దుయ్యబట్టారు. ప్రతి గ్రామంలో రాజకీయ ఉద్యమ వేదికగా బీసీ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అందుకోసం పట్టణ బీసీ నాయకులు పల్లెబాట పట్టారని తెలిపారు. సమావేశంలో కాచర్ల లక్ష్మీనారాయణ, రాజు, అబ్బులు, నర్సయ్య, సాయిలు, పురుషోత్తం, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Mohammed Sirajuddin** S/o Shaik Hyder, Aged 65 Yrs, Occ:Business, R/o H.No.9-2-3, Mustaid Pura, Khila Road, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

Existing R.C.C. Roof Mulgi along-with Madras Terrace, Tin sheet and Mangalore Tiles Roof residential house with Open place, bearing Part of Municipal No.4-1-60 & 4-1-61) and New No.4-1-64, situated in Ward No.4, Block No.1 at Azam Road, Nizamabad within the Municipal Corporation Limits of Nizamabad Regn.Sub District and Regn.District Nizamabad

Total Area: (192.47) Sq.Yards or (160.92) Sq.Meters

Plinth Areas: i. Ground Floor 1550 Sq.Fts, ii. First Floor 1732 Sq.Fts iii. Second Floor 1732 Sq.Fts

Bounded by : North :: Schedule – A property allotted to First Party (Sri Mohammed Zia Uddin), Shop of Late Ayub Ali & House of Dr.Mohammed Siraj Uddin (Fourth Party) **South ::** 11'-0" Wide Lane **East ::** House of Late Hyder Ali & House of Late Ayub Ali **West ::** Azam Road, Schedule – A property allotted to First Party (Sri Mohammed Zia Uddin), Shop of Late Ayub Ali and Shop of Late Hydera Ali

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

ఆర్మూర్‌టౌన్, జనవరి19: పసుపు బోర్డు ఏర్పాటులో అందరి కృషి ఉందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల ఒత్తిడి, పోరాటాలతోనే పసుపుబోర్డు వచ్చిందన్నారు. రైతులను అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

ఆర్థిక సాయం

వేల్పూర్, జనవరి 19: మండల కేంద్రంలో ఆదివారం హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రామన్నపేట్ గ్రామానికి చెందిన గడ్డం వినయ్‌కుమార్ కుమారుడు వర్ణిత్‌కు వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ సభ్యులు బాల సాయిలు, ప్రవీణ్, లింబాద్రి జైపాల్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

వేల్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వేల్పూర్/రెంజల్, జనవరి 19: వేల్పూర్ మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్